

# జైమిని




# JAIMINI

**Astrological Bi-lingual Monthly e-Magazine**

**(Published in 'Telugu' & 'English' languages)**

కీ॥శే॥ బ్రహ్మశ్రీ, కళాసరస్వతి

## వేమూరి రామమూర్తి శాస్త్రి

గారి

## జయంతి సంచిక

**October'2017**



# Jaimini

## Astrological Bi-lingual Monthly eMagazine

## Telugu & English

**Founder Editor-** Sampath kumar Medavarapu

**Editor-** Shanmukha Teli

**Volume-1 ; Issue-4** **7-10-2017** **సంపుటి- 1సంచిక-4**

श्लो॥ दशा प्रबन्धेन विचिंतयेत् दृढम्
दृढेतरं चाऽष्टकवर्ग गोचरैः
दृढाऽदृढं योगवशेन चिंतयेत्
इति त्रिधा जातक सूक्ष्म संग्रहः ॥

Dṛḍha karma can be Known by present Daśā Adṛḍhakarmā by Aṣṭakavarga-Gocāra [Transit ],Dṛḍhādṛḍhakarmā by Yoga.Thus the micro level technique of the predictions.

## The best articles in "Sep 2017"

**1-"parents death"-Niryana Shula Dasa -Dipleep.T**

**2- "పదనాథాంశ దశ"- వివాహకాల నిర్ణయం - P.V.రమణ**

# Jaimini

## Astrological Bi-lingual

## Monthly eMagazine

## Telugu & English


www.jaimini.org

sampathkumar57@gmail.com

Volume-1 ; Issue-4 Oct 2017



Editors-

Sampath kumar Medavarapu – Shanmukha Teli

Panel of Scholars

1-Dileep .T

2-Guru Rajesh

3-YVLN Prasad

4-Chandrasekhar Rao

5-Viswnath .N

6-SatyaRao.P

7-kedar.T

8-K.Nirmala Devi

9-Dr. Sunadari Prakhya

10-N.Kamala Devi

11-P.Nanaji Patnaik

12-P.V.Ramana


## CONTENTS


1-సంపాదకీయం- సంపత్ కుమార్ .M

2-Sri K.NRao about శ్రీ వేమూరి

3-జైమినీ సూత్రేషు పఞ్చమాధ్యాయ: సవ్యాఖ్య:

4- చరపర్యాయ దశ [8వ ఆయుర్దశ]

-సంపత్ కుమార్.M

5-“ ఆరూఢం” విశేష పరిశీలన

- పెళ్ళకూరు వెంకట రమణ [ మలేషియా ]

6- జైమినిలో “శ్రీవేమూరి” వారి టెక్నిక్స్

-సంపత్ కుమార్.M

7-“కళా” శబ్దానికి అర్థం భాగలు కాదు.లిప్తలు [Minutes ] -సంపత్ కుమార్.M

8- Quiz-1 {శాసన సభ ఎన్నికలు}

9- Quiz-2 {లోక సభ ఎన్నికలు}


Next Issue features.....................

Kindly send your opinion on

“The best article”

Before 30-10-2017

# సంపాదకీయం

**శ్రీ వేమూరి జయంతి సంచిక**గా ఈ నెల పత్రిక విడుదల అవుతున్నది. ఈ సందర్భంగా వారి జీవిత విశేషాలూ- నా అనుభవాలూ కొన్ని వివరిస్తాను. శ్రీ వేమూరి రామమూర్తిశాస్త్రి గారు **1909-10-05 వ తేదీన,23-14 నిగలకు** నిడదవోలులో బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు,వైదిక-స్మార్త-జ్యోతిష శాస్త్రములను అభ్యసించారు.1974-1975 లో వారిని కలిసి కొంత జైమిని శాస్త్రం అభ్యసించాను, ఆరోజులలో నేను రాజమండ్రిలోని"గౌతమీ విద్యాపీఠంలో""**సాహిత్య విద్యా ప్రవీణ, తర్క శాస్త్రం,** చదువుతూఉండేవాణ్ణి.వారానికి ఒకసారి వారివద్దకు పురుషోత్తపల్లి వెళ్ళేవాణ్ణి.అప్పటికి విద్యార్థి దశలోనే ఉండటంచేత జైమిని

సంస్కృత వ్యాఖ్యానాల గూర్చి తెలియదు.సుబోధినీ [నీలకంఠునిది] సంస్కృత వ్యాఖ్యానం మాత్రమే **1937** పుస్తకం ఉండేది. **ఆత్మకారక- ఆరూఢ నిర్ణయాలు** వారు చెప్పినది యే గ్రంథంలోనూ లభించలేదు.అనంతరం నా స్వాధ్యాయంలో నేను గ్రహించినది, వ్యాఖ్యానాలు తప్పుదారి పట్టించాయని-"స్వ" శబ్ద నిర్వచనమే తప్పు చెప్పారు.కనుక **"శాస్త్రదృష్టం-గురోర్వాక్యం-తృతీయం ఆత్మనిశ్చయః"** అను ప్రామాణిక వాక్యాన్ననుసరించి, ఆత్మనిశ్చయం చేసుకోవడానికి చాలాకాలం పట్టింది.ఆయుర్నిర్ణయం చేయనిదే ఫలితం చెప్పరాదు.కానీ ఆయుర్విషయం జాతకులకు తెలియజేయరాదు.

ముందుగా, గ్రంథ వ్యాఖ్యానాలు- ఇతర ప్రముఖులూ చెప్పినది బోధించి ఆ పై శ్రీ వేమూరి వారి విధానం చెబుదామని అనుకొని ఎవరికి నచ్చిన-మెచ్చిన- స్వానుభవంతో వారు జైమిని విధానం అనుసరిస్తారని భావించాను. ఇక ఫలితవిషయానికి వస్తే అది **అంతఃస్ఫురణయే** తప్ప భిన్నంగా యేదీ లేదు. శ్రీ వేమూరి వారు పదనాథాంశలో యెక్కువగా ఫలితాలు చెప్పినా సుమారుగా 20 రకాల దశలు ఉపయోగించేవారు. వాటిని సోదాహరణంగా త్వరలో వివరిస్తాను. 1984 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "కళా సరస్వతి" బిరుదుతో వారిని సత్కరించింది.వీరికి శ్రీ బి.వి.రామన్ తో మంచిస్నేహం ఉండేది., భారతీయ విద్యాభవన్[**ముంబై**] 1977లో వీరిని సన్మానించారు. **11-04-1985**లో స్వర్గస్థులైనారు. స్వస్తి

**16-09-2017;** **సంపత్ కుమార్ మేడవరపు**

# శ్రీ వేమూరి రామమూర్తిశాస్త్రి గారిపై



-శ్రీ కె.యెన్.రావు గారి అభిప్రాయం

**11-01-2004**

Sri Vemuri Ramamurthy Sastri

I had heard about the late *Sri Vemuri Ramamurthy Sastri* from many people coming from Andhra for many decades and never met him. Some praised him sky high for great predictions, some criticised him for wrong readings. It appeared intriguing to me that a person who made such great predictions as people said could fail so badly, so very badly. Some failures are common to all astrologers but how could he fail so badly ? The question remained unaswered because people talking about him were not astrologers. It was a case which needed sympathetic understanding.

Then I personally had some occasions to hear of his predictions absolutely first hand when people came to me with his written predictions. These people had some papers with them. In one sheet was the horoscope and navamsha , and sometimes other vargas with

1) Seven karakas of Jaimini.

2) Padas prepared without any rules of exception which Sitaram Jha wrote about.

3) Jaimini dasha calculated, sometimes mentioning the dasha he used and many times there was no mention of the dashas.

4) He seemed to know more than twenty Jaimini dashas which he sometimes mentioned in his written readings in which he gave his astrological reasons which I have not seen any other astrologer do. It is how I discovered the use of Mandook Dasha which he mentioned many times in his readings giving dasha periods.

The readings were read out to me because the people who had it, told me that there were some unpleasant parts which could not be shown to anyone. Even if they had shown it to me, I could have read them very slowly because they were in Telugu. I have been terribly out of touch with Telugu because I spent my life in northern India after my infancy in the south.

I noted the horoscope and the dasha calculation etc in my records and heard the readings read out to me. After the person concerned left, I poured over the horoscope and tried to figure out how Sri Vemuri Ramamurthy Sastri had given those predictions. So you must remember I took mental notes mostly but applied whatever principles I could find out repeatedly to other horoscopes and picked up valuable tips not available in any book.


I will refer to them in subsequent mails.

Yours,

K.N.Rao.
Editor, Journal of Astrology,
F291 Saraswati Kunj, Patparganj, Plot No 25,
I.P.Extension,
Delhi 110092

Un-published *5th Chapter* of "Upadesa Sutras"

ఈ అముద్రిత జైమిని ఉపదేశ సూత్ర పఞ్చమాధ్యాయము శ్రీ శ్రీపాద వేంకటరమణ దైవజ్ఞుల నుండి శ్రీ మథుర కృష్ణమూర్తి శాస్త్రి గారి ద్వారా శ్రీ రవీంద్ర భగవత్ గారికి చేరినది. వీరి ద్వారా సంపత్ కుమార్ వద్దకు చేరినది. దీనిని సంపత్కురీ తెలుగు వ్యాఖ్యానముతో ప్రప్రథమముగా ఈ ఇ-మాగజైన్ లో ప్రచురించుచున్నాము.



సంపత్కురీ తెలుగు వ్యాఖ్యానం - మేడవరపు సంపత్ కుమార్ -కాకినాడ

జైమినీ సూత్రేషు పఞ్చమాధ్యాయ: సవ్యాఖ్య:

పఞ్చమాధ్యాయ:- ప్రథమపాద: { 58 సూత్రాణి }

అథ పఞ్చమాధ్యాయే ప్రథమ: పాద:

గత సంచిక తరువాయి..............

అన్యైరన్యథా 5-1-39

సంస్కృత వ్యాఖ్య:- అన్యథా = దుష్టరాశి పాపయోగే సతి అన్యథా= విపరీతం భవతీతి భావ: ।

సంపత్కురీ తెలుగు వ్యాఖ్యానం-పైన చెప్పిన స్థానములకు పాపగ్రహ సంబంధమున్నచో అశుభ ఫలితములు జరుగును.

యథాసంఖ్యమనుదేశ: సమానామ్ 5-1-40

సంస్కృత వ్యాఖ్య:- సమానాం = వర్షాణాం, యథా యథా రాశిషు ఉపలబ్ధ వర్షాణి సంభవంతి, తథా తత్సంఖ్యాకమితేషు వర్షేషు తత్తదుక్త ఫలాని పరికల్పనీయానీతి భావ:।

సంపత్కురీ తెలుగు వ్యాఖ్యానం-రాశులకు ఎన్ని సంవత్సరములు వచ్చునో అన్నవ సం॥ లో ముఖ్యమైన ఆ యా ఫలితమలు సంభవించును.

ప్రథమ-చరోభయానాం అల్పార్థ కతిపయనేమాశ్చ 5-1-41

సంస్కృత వ్యాఖ్య:- ప్రథమం,చరాద్యుభయాంతం కతిపయ నేమా సంఖ్యాకాని వర్షాణి భవంతి తేషు శుభాశుభేషు ఉక్త ఫలేషు యోగ్యానుసారేణ ప్రదర్శనీయమిత్యర్థ: ।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- చరరాశి మొదలుకొని ద్విస్వభావ రాశి వరకు , వాటికి చెప్పబడిన శుభాశుభ ఫలితములు ఆయా సం॥ములలో జరుగును.

## దుర్భగః దుశ్శనినా 5-1-42

సంస్కృత వ్యాఖ్య:- గ్రహస్య చతుర్దిక్షు సంభవ వృక్షాదిరూపం గ్రహాణాం ప్రదర్శయతి। దుర్భగః=దుర్వృక్షః, శనినా జ్ఞాతవ్య:।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- గ్రహములకు నాలుగు దిశలందూ ఉండు వృక్షములను గూర్చి వివరించుచున్నాడు.శని వలన దరిద్ర వృక్షము తెలుసుకొన వచ్చును.

## బుధ-గురుభ్యాం విఫలసఫలాత్ 5-1-43

సంస్కృత వ్యాఖ్య:- బుధస్తు విఫలవృక్షః, సఫలస్తు గురౌ ।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- బుధ గ్రహము వలన ఫలించని వృక్షమూ-గురు గ్రహము వలనఫలించు వృక్షమూ తెలియును.

## శుక్రేణ పుష్ప వృక్షః 5-1-44

సంస్కృత వ్యాఖ్య:- స్పష్టార్థః..............................

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- శుక్ర గ్రహము వలన పుష్పించు వృక్షము ఏర్పడును.

## అంతస్సారో భానోః 5-1-45

సంస్కృత వ్యాఖ్య:- భానోస్సకాశాత్ అంతస్సార వృక్షో భవతి।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- రవి గ్రహము వలన లోపల రసమూ, సారమూగల వృక్షము ఉండును.

## చన్ద్రేణ క్షీరిణాం 5-1-46

సంస్కృత వ్యాఖ్య:- చన్ద్ర సకాశాత్ క్షీరో భవతి।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- చంద్రగ్రహము వలన పాలుకారు వృక్షము ఉండును.

**కంటకాది: కుజాత్ 5-1-47**

సంస్కృత వ్యాఖ్య:- కుజ సకాశాత్ కంటకాది వృక్షో భవతి ।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- కుజగ్రహము వలన ముళ్ళ చెట్లు ఉండును.

**బలాబలే సఫల-విఫలౌ జ్ఞేయోఽత్ర విశేష: 5-1-48**

సంస్కృత వ్యాఖ్య:- బాలాబలేన సఫల విఫల వృక్షస్తు కల్పనీయమితి భావ: ।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- గ్రహముల బలాబలములననుసరించి ఆయా వృక్షములుండును.

## మరణ విధానము

**బుధేన జ్ఞాన పూర్వం 5-1-49**

**బుధ-శుక్రాభ్యాం తటాకే 5-1-50**

**బుధ-శనిభ్యాం అశనిపాతే 5-1-51**

**కుజ-శని-చంద్ర-రాహుభిస్సంనిపాత: 5-1-52**

**బుధ-శుక్రేందు-గురుభి: శ్లేష్మ రోగ: 5-1-53**

సంస్కృత వ్యాఖ్య:- స్పష్టార్థ:..........................

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- బుధ గ్రహము వలన మరణ సమయము జ్ఞాన పూర్వకముగా ప్రాణము విడచును. బుధ-శుక్రుల వలన జల సమీప ప్రాంతములందు, బుధ-శనుల వలన పిడుగు పడుట లేదా విద్యుత్ వలన, చంద్ర-కుజ-శని-రాహువుల వలన టైఫాయిడ్- కామెల్ల,లేదా జీర్ణకోశ వ్యాధులవలన , బుధ-గురు-శుక్రుల వలన ఆస్త్మా లేదా శ్లేష్మము , ఊపిరితిత్తుల వ్యాధి రోగముల వలన మరణము సంభవించును.

## లగ్న నాథాభ్యాం యావత్ క్రూరే చతుష్టయేషు 5-1-54

సంస్కృత వ్యాఖ్య:- లగ్నాష్టమాభ్యాం యావత్ పర్యంతం క్రూరాస్సంభవంతి, చతుష్పద ఋక్షే సూపితశ్చేత్ చతుష్పదాదీనీతి।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- లగ్న-అష్టమ స్థానములనుండి ఎన్ని రాశుల దూరములో క్రూరగ్రహములుండునో అంతవరకూ, మరియు చతుష్పద రాశులలో[ కేంద్ర స్థానములలో]

క్రూరగ్రహములుండునో అంత వరకూ ఆయువు ఉండును.

## రాశ్యంశక దృగాణే వీతదృష్టేతి 5-1-55

సంస్కృత వ్యాఖ్య:- రాశ్యంశక దృగాణైర్వా= రాశి,అంశక, ద్రేక్కాత: తత్ ప్రాప్యతీత్యర్థ:।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- రాశి-నవాంశ-ద్రేక్కాణముల వలన కూడా దీనిని పరిశీలించవచ్చును.

## నవేతి విభాషా 5-1-56

సంస్కృత వ్యాఖ్య:- పాపయోగో న సంభవతి చేత్ భావేవేతి విపరిభావా: ।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- పాపగ్రహ సంబంధము లేనిచో మరణము సంభవించదు.

## క్రియాప్రియో హర్ష: 5-1-57

సంస్కృత వ్యాఖ్య:- శుభపాపయో: హర్షామర్ష:............................

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- శుభగ్రహములవలన శుభ ఫలితములూ, పాపగ్రహముల వలన అశుభ ఫలితములూ జరుగును.

## భావేశయో: రోచిషి 5-1-58

సంస్కృత వ్యాఖ్య:- భావేశయోర్బలే అష్టమ త్రికోణేతి భావ: ।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- శుభ భావాధిపతులు, అష్టమ త్రికోణ స్థానములందు బలముగానున్నచో ఆయువు అధికముగానుండును.

**ఇత్యుపదేశ సూత్రే వ్యాఖ్యానే పఞ్చమాధ్యాయస్య ప్రథమ: పాద:॥**


.......................................................................................................................సశేషమ్ 8-9-2017

## ప్రతి జైమిని విద్యార్థి జీవితకాలములో గుర్తుంచుకోవాల్సిన జైమిని జ్యోతిష సూత్రాలు

క్వచిత్ సద్ గ్రహాణామ్{అధ్యాయం 1 పాదం 1 సూత్రం 7}
Kwachit sad grahanam{Adhyaya 1 Chapter 1 Sutra 7}

*రి:ఫ నీచ కామస్థాః విరోధినః*{అధ్యాయం 1 పాదం 1 సూత్రం 8}
*Ripah Neecha Kamasthah Virodhinah*{Adhyaya 1 Chapter 1 Sutra 8}

# చరపర్యాయ దశ [8వ ఆయుర్దశ]



-సంపత్ కుమార్ మేడవరపు

**ఒకే జాతకం** తీసుకొని **పది** అయుర్దాయ దశలు వివరించిన ఘనత శ్రీ రాఘువభట్టుది. రాఘువభట్టు తన"**జాతక సార సంగ్రహం**" పుస్తకంలో **12 ఆయుర్దశలు** వివరించాడు. అందులో ఈ చరపర్యాయదశ ఎనిమిదవది. చరదశలు మూడు రకాలుగా వివరించాడు..

**1- చరదశ; [ఫలిత దశ] ;** 1-4 రాశులలో బలమైనది గ్రహించాలి.

**2- చరపర్యాయ దశ [ఆయుర్దశ]** ; 1-7 రాశులలో బలమైనది గ్రహించాలి.

**3- చరపర్యాయ దశ [ఫలిత దశ] ;** 1-5-9 రాశులలో బలమైనది గ్రహించాలి.

చరపర్యాయదశ [ఆయుర్దశ] ఎలా చూడాలో రాఘువభట్టు పద్ధతి చెప్పి, ఆ తరువాత కొన్ని ఉదాహరణ జాతకాలు వివరిస్తాను. ముందుగా రాఘువభట్టు సంస్కృత వ్యాఖ్య ఇట్లున్నది.

**అధికార సూత్రం- పిత్రు-లాభ ప్రాణితోఽయం [ జై ॥ సూ 2-4-7]**

**వ్యాఖ్యానం-పిత్రు-లాభయో: లగ్న-సప్తమయో: య: ప్రాణీ తమారభ్య దశా ఇతి న్యాయేనలగ్న-సప్తమయో: ప్రబలవద్రాశిమారభ్య ప్రకృతి చక్రవశేన దశాం నీత్వా ఆరంభరాశే: షష్ఠాష్టమవ్యయేషు య: పాపదృగ్యోగాదినా అధిక:,తద్ రాశిదశాయాం మృతిర్వాచ్యా। ఇయందశా దశాంతర సంవాదేసత్వే ప్రామాణికీ బోధ్యా।**

**అస్మిన్నర్థే అభియుక్త కారికా:[ వృద్ధ కారికా]- శ్లో|| నృణాం మృతిర్విశేషేణ చరపర్యాయతోభవేత్ | బలభాత్ చరపర్యాయం నయేత శశి- లేయయో: ||**

**జాయా 6-నారీ 8 –నీచ 12 భేషు పాపదృష్టిర్యుతిర్వా।**

**యస్య తస్మిన్ మృతిం వింద్యాత్ సంవాదాత్ నిశ్చయం వదేత్॥**

**తాత్పర్యం-** లగ్న-సప్తమములలో**[1-7]** బలమైన రాశిని గ్రహించి ప్రకృతిచక్ర రీత్యా దశలను సాధించి,ఆరంభ రాశినుండి **6-8-12** రాశులలో యే రాశి పాపసంబంధము పొందునో ఆ రాశిదశ యందు మరణము చెప్పవలయును.ఈ దశ ఇతర ఆయుర్దశతో పోల్చి ఖచ్చితముగా చెప్పుటకు ప్రామాణికముగా గ్రహించవచ్చును. [**దశా సం॥లు ఆ రాశ్యధిపతి వరకూ లెక్కించాలి. అంతర్దశలకు దశారాశికి 1-7 స్థానములలో బలమైనది గ్రహించాలి**].

ఇందుకు **వృద్ధ కారికా** ప్రమాణము ఇట్లు కలదు.

శశి-లేయయోః [**కటపయ రీత్యా శశి = 7; లేయ = 1**] అనగా లగ్న-సప్తమములలోబలమైన రాశిని గ్రహించి ప్రకృతి చక్రరీత్యా దశలను సాధించి,ఆరంభ రాశినుండి 6-8-12 రాశులలో యే రాశి పాపసంబంధము పొందునో ఆ రాశిదశ యందు మరణము చెప్పవలయును.


**రాఘువభట్టు ఇచ్చిన ఉదాహరణ-** శకాబ్దములు **1529** క్రోధి సంవత్సర జ్యేష్ఠ శుద్ధ షష్ఠి గురువారం ఘటికా:50-45 ; అనగా **క్రీ॥శ 1604-06-2 రాత్రి 1-38.**

**ఇదే జాతకం హెూరాదశకూ- దర్పణదశకూ –శూలదశకూ- చరపర్యాయదశకూ-వర్ణద దశ- ఉదాహరణగా ఇచ్చి మరణ నిర్ణయం చేసినాడు, పూర్వగ్రంథములలో ఇంత వివరముగా యే జాతకమూ ఇన్ని దశలతో చర్చించబడలేదు.**

ఈ జాతకములో లగ్న-సప్తమములో అనగా, మీనం-కన్యలలో ,కన్య బలమైనది. కన్యనుంచి చరపర్యాయదశ ప్రారంభమైనది. కన్య సరిరాశి కావున తరువాతదశలు వెనుకకు వచ్చును. కన్యకు 4సం॥లు, అనంతరం సింహం-కర్కాటకం-మిథునం-వృషభం-మేషం-మీనం-కుంభం-మకరం- ధనుస్- వృశ్చికం.......ఇంతవరకూ దశా సం॥లు క్రమముగా 10-12-12-11-6-4-10-3-12-3 సం॥లు వచ్చినవి, మొత్తం=89 సం||లు.

| | | | |
|---|---|---|---|
| లగ్నం | కేతు | రవి | బుధ |
| | రాశి<br>క్రీ॥శకం<br>1604-జూన్-2/ 3<br>రాత్రి 1-38 | | శుక్ర |
| | | | చంద్ర<br>హె.ఆ.ల |
| గురు R | శని R | రాహు | కుజ |


**2-ఉదాహరణ- M.Prabhakara Sastry; 1960-08-01; 14.55;Kakinada**




**1-7** రాశులలో బలమైనది 7, కనుక వృషభం నుంచి చరపర్యాయదశ ప్రారంభం,సరిరాశి కనుక అనంతర దశలు వెనుకకు వస్తాయి. మేషం-మీనం-కుంభం-మకరం- ధనుస్-వృశ్చికం-తుల.......ఇంతవరకూ దశా సం॥లు క్రమముగా 10-2-4-11-2-12-10-10-సం॥లు వచ్చినవి, మొత్తం=72 సం||లు.వీరు తులారాశి దశలో /ధనుస్ అంతర్దశలో మరణించారు.

ఈ రాశి లగ్నానికి వ్యయరాశి, లగ్నాధిపతికి అష్టమరాశి.


**3-ఉదాహరణ- N.T.R; 1923-05-23; 18.40;Nimmakuru.**




| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| As: | 19 Li 11 | Su: | 13 Ta 19- GK | Mo: | 18 Li 50- AmK | Ma: | 5 Ge 38- DK |
| Me (R): | 14 Ta 18- PK | Ju (R): | 18 Li 32- BK | Ve: | 15 Ar 28- MK | Sa (R): | 20 Vi 53- AK |
| Ra: | 23 Le 45 | Ke: | 23 Aq 45 | HL: | 16 Ar 03 | GL: | 5 Vi 50 |

**1-7** రాశులలో బలమైనది 1, కనుక తుల నుంచి చరపర్యాయదశ ప్రారంభం, బేసి రాశి కనుక అనంతర దశలు వరుసగా వస్తాయి. వృశ్చికం-ధనుస్-మకరం-కుంభం-మీనం-మేషం-వృషభం-మిధునం-కర్కాటకం; క్రమముగా 10-12-12-11-6-4-10-3-12-3 సం॥లు వచ్చినవి, మొత్తం=72 సం||లు.వీరు తులారాశి దశలో /ధనుస్ అంతర్దశలో మరణించారు.


**4-ఉదాహరణ- Puttaparthy SaiBaba;1926-11-23;6.23;Puttaparthy[A.P]**



**1-7** రాశులలో బలమైనది **1,** కనుక వృశ్చికం నుంచి చరపర్యాయదశ ప్రారంభం, సరిరాశి కనుక అనంతర దశలు వెనుకకు వస్తాయి. తుల-కన్య-సింహం-కర్కాటకం-మిథునం-వృషభం-మేషం-మీనం-కుంభం-మకరం- ధనుస్- వృశ్చికం.......ఇంతవరకూ దశా సం॥లు


క్రమముగా 8-2-11-12-6-10-12-3-10-3-2-8 సం॥లు వచ్చినవి, మొత్తం=87 సం||లు.వీరు వృశ్చిక దశలో మరణించారు.ఆరంభ రాశియే అయినది,ఇందు శని-అష్టమాధిపతి బుధుడు,మారకుడుశుక్రుడు,రవి ఉన్నారు.లగ్నాధిపతికి సప్తమరాశి.

**5-ఉదాహరణ- OsamaBin Laden; 1957-3-10;23-30; Riyadh;**




**1-7** రాశులలో బలమైనది **1,** కనుక వృశ్చికం నుంచి చరపర్యాయదశ ప్రారంభం,సరిరాశి కనుక అనంతర దశలు వెనుకకు వస్తాయి. తుల-కన్య-సింహం-కర్కాటకం-మిథునం-వృషభం-మేషం-మీనం.......ఇంతవరకూ దశా సం॥లు క్రమముగా 10-5-6-10-2-9-4-2-10 సం॥లు వచ్చినవి, మొత్తం=58సం||లు.వీరు మీనరాశి దశలో 55వ ఏట మరణించారు. మీనరాశికి అష్టమరాశిలో రాహుస్థితి, అష్టమరాశినుంచి చంద్రదృష్టి. వ్యయంలో DK [**బుధుడు- Vemuri version**]

6 -ఉదాహరణ- Sonia Gandhi ; 09-12-1946; 21.30.;Lusiana[Italy]




| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| As: | 25 Cn 33 | Su: | 24 Sc 10- AK | Mo: | 9 Ge 57- PK | Ma: | 1 Sg 17- DK |
| Me: | 3 Sc 26- GK | Ju: | 23 Li 07- BK | Ve: | 24 Li 09- AmK | Sa (R): | 15 Cn 32- MK |
| Ra: | 18 Ta 45- PiK | Ke: | 18 Sc 45 | HL: | 16 Cp 29 | GL: | 5 Li 49 |

**1-7** రాశులలో బలమైనది **1,** కనుక కర్కాటకం నుంచి చరపర్యాయదశ ప్రారంభం, సరిరాశి కనుక అనంతర దశలు వెనుకకు వస్తాయి. మిథునం-వృషభం-మేషం-మీనం-కుంభం-మకరం- ధనుస్- వృశ్చికం.......ఇంతవరకూ దశా సం॥లు క్రమముగా 10-12-12-11-6-4-10-3-12-3 సం॥లు వచ్చినవి, మొత్తం=79 సం||లు.వీరికి ప్రస్తుతం తులా దశ **2025 వరకూ** జరుగుతున్నది.

*******

శ్లో॥ సదసత్ జ్ఞాన సముద్రాత్ సముద్భవం దేవతాప్రసాదేన

సత్ జ్ఞానోత్తమ రత్నం మయా నిమగ్నం స్వమతినావా॥

**ఆర్యభటీయమ్-గోళ పాదం-49**

## ప్రతి జైమిని విద్యార్థి జీవితకాలములో గుర్తుంచుకోవాల్సిన జైమిని జ్యోతిష సూత్రాలు

న న్యూనా విబలాశ్చ{అధ్యాయం 1 పాదం 1 సూత్రం ౯}

*Na nyuna vibalascha* {Adhyaya 1 Chapter 1 Sutra ౯}

↔

ప్రాగ్వత్ త్రికోణే {అధ్యాయం 1 పాదం 1 సూత్రం 10}

*Pragwas Trikone* {Adhyaya 1 Chapter 1 Sutra 10}

***Paralysis:*** **If the lord of the Lagna occupy a sign ruled by Mercury or Mars and be aspected by an inimical planet. Ex- NTR**

***Filaria:*** **If lords of I st and 6th houses as well as Moon be posited in dusthanas and are inMakara Navamsa.**

***Pleurisy:*** **If Mercury or Mars occupy 6th house in double-bodied sign, and are afflicted.**

**“A physician without the knowledge of astrology has no right to call himself a physician.”** - *Greek Physician Hippocrates, father of Allopathy*

# "ఆరూఢం" విశేష పరిశీలన



-పెళ్ళకూరు వెంకట రమణ [ మలేషియా ]

జ్యోతిషం జీవన పథాన్ని, పరిధిని నిర్దేశిస్తుంది.అందువలన జాతక చక్రము లోని ఆయా గ్రహస్థితులను అనుసరించి "**భవిష్య జీవన పథం**" లోకి ప్రవేశించడానికి, ఆయా విషయాలను సమన్వయం చేసుకునే విషయంలో పరాశర పద్ధతిలో భావాధిపతుల సంబంధము మాత్రమే పరిగణించబడుతుండగా, జైమినీ విధానములో ఆయా భావాధిపతుల సంబధమునే కాకుండా, పదముల కలయికను కూడా పరిశీలించ వలసి ఉంటుంది.అప్పుడు మాత్రమే జాతక చక్రములోని యోగ పరిధి, విస్తృతి స్పష్టమవుతుంది. అందుకే ఒక యోగాన్ని పరిశీలించేటప్పుడు తత్సంబంధ కారకుడినీ, అధిపతినీ నిశితంగా పరిశీలించనిదే ఫలితాన్ని నిర్ధారించకూడదన్న **శాస్త్రవిధిని** అనుసరించి, ఆరూఢ చక్రములో ఏయే పదముల కలయిక యోగదాయకమో, అట్టి యోగాదాయక పదముల స్థితికి పరాశర పద్ధతిలో గల భావకారక మరియు భావాధిపతులకు గల సంబంధమును ఆరూఢపద విధానముతో సమన్వయము చేయడం ద్వారా జాతకం యొక్క పరిధి పదము మరియు జాతక స్థాయి నిర్ణయించుటకు ఏ మేరకు ఎలా ఉపకరిస్తుందో తెలుసు కుందాము.

సాధారణము గా ఆరూఢచక్రములో ఆయా పదములకు గల యోగ దాయక స్థితి:

- ఆరూఢమునకు ద్వితీయము రాజ్యారూఢమగుట
- ఆరూఢమునకు ద్వితీయము నందు ఉపపదముండుట

- ఆరూఢమునకు చతుర్థము రాజ్యారూఢముగానీ, ఉపపదము గానీ అగుట
- దారారూఢమునకు ఉపపదము ద్వితీయమందుండుట
- జన్మలగ్నమునకు చతుర్థము, రాజ్యారూఢముగానీ, ఉపపదము గానీ అగుట
- ఆరూఢ - దారారూఢములు గానీ, ఆరూఢ – భాగ్యారూఢములు గానీ, ఒకే రాశియందుండుట లేదా సమసప్తక స్థితినొందుట
- ఉపపదము, రాజ్యారూఢములు గానీ కోశారూఢము, ఉపపదము, రాజ్యారూఢములు గానీ ఏకరాశి స్థితినొందుట
- వాహన కోశారూఢములు ఒకటి యగుట
- మంత్రారూఢ, భాగ్యారూఢములు ఒకటి యగుట
- రాజ్యారూఢమునకు, భాగ్యారూఢము ద్వితీయమందుండుట
- ఆరూఢ, మంత్రారూఢ, దారారూఢ, భాగ్యారూఢములు ఏకరాశి యందు స్థితి కలిగి ఉండుట
- ఆరూఢ, వాహనారూఢ, రాజ్యారూఢ, ఉపపదములు ఏకరాశి స్థితి యందుండుట
- ఆరూఢ పదములన్నియు మూడు రాశులయందు స్థితినొందుట
- పదమాలికా యోగము
- అయిదుగురు అధిపతులు కలిసి ఏదో ఒక పదమునందుండుట
- **ఆరూఢ – రాజ్యారూఢములకు గానీ, ఆరూఢ – ఉపపదములకు గానీ, భాగ్యారూఢ – రాజ్యారూఢములకు గానీ షష్ఠాష్టక స్థితి లేకుండుట**

- రాశి చక్రములోని గ్రహములన్నియు ఏదో ఒక ఆరూఢ పదమందు ఉండుట గానీ, లేదా ఏ ఆరూఢము గ్రహవర్జితము గాకుండా ఉండుట.

అయితే, ఆరూఢపదములలో గల ఎనిమిది పదములను రెండు వర్గములు గా భావించి పరిశీలించినట్లయితే, **ఆరూఢ, మంత్రారూఢ, దారారూఢ, భాగ్యారూఢము (1,5,7,9) లకు షష్ఠాష్టక స్థితి కలుగదు.**

కానీ, కోశారూఢ, వాహనారూఢ, రాజ్యారూఢ, ఉపపదములకు (3,4,10,12) ఆరూఢ చక్రములో షష్ఠాష్టక స్థితి కలుగటకు అవకాశమున్నది. అందువలన ఈ షష్ఠాష్టక స్థితి కంటే

మొదటి వర్గముగా భావించబడిన లగ్నారూఢ, మంత్రారూఢ, దారారూఢ, భాగ్యారూఢములతో, **రెండవ వర్గముగా తీసుకొనబడిన ఉపపదము, రాజ్యారూఢములతో గానీ, భాగ్యారూఢ, రాజ్యారూఢ, ఉపపదములతో గానీ, ఏర్పడు షష్ఠాష్టక స్థితికి రాజ యోగ స్థితి విషయంగా విశేష ప్రాధాన్యత చెప్పబడినది.**

ఎందుకంటే ఇటువంటి యోగములు జాతక చక్రములో ఒకటి, రెండుగా ఉన్నప్పుడు ఆయా భావములకు గల వ్యతిరేకతను తత్సంబంధముగా వ్యతిరేక ఫలితములు, మూడు, నాలుగుగా ఉన్నప్పుడు రాజయోగముగా మారి అనుకూల యోగములుగా అనుభవం లోకి రావడం జాతకములలో గమనించవచ్చును.

ఈ విశేషమును పరాశర పద్ధతితో సమన్వయ పరిచినపుడు:

1) **లగ్నాధిపతికి దశమాధిపతి షష్ఠమందు గానీ, వ్యయమందు గానీ ఉన్నప్పుడు మాత్రమే ఆరూఢ ద్వితీయము రాజ్యారూఢమవుతుంది.**

ఈ యోగ ఫలిత విషయమున లగ్న దశమాధిపతులకు గల యోగ బలము ననుసరించి జాతకునకు అనుకూలముగా కలిసి వచ్చుట గానీ లేదా కొంత మేర సహాయపడుట గానీ జరుగుట గమనించ వచ్చును.

2) ఆరూఢమునకు ద్వితీయమునందు ఉపపదముండుట వలన జాతకులు స్వయంకృషి, స్వయం ప్రతిభలతో అభివృద్ధినొందుతారు. పూర్వ పుణ్య ఫలితములు కూడా ప్రస్ఫుటమవుతాయి.

3) **లగ్నాధిపతికి రాజ్యాధిపతికి అష్టమమందున్నప్పుడు మాత్రమే ఆరూఢమునకు చతుర్థము రాజ్యరూఢము కాగలదు. ఇట్టి యోగజాతకులు స్వయంకృషితో అభివృధి పొందుతారు.** ఇదే యోగములో ఉపపదమునకు చతుర్ధ స్థితి వలన అభివృద్ధి, బాధ్యత నిర్వహణ, జాతకునికి గల స్థితి-గతులననుసరించి ఉంటూ ఉంటుంది.

4) జన్మలగ్నమునకు చతుర్థము రాజ్యారూఢము గానీ, ఉపపదము గానీ అయినపుడు స్వార్జిత సంపాదనము తో పాటు చిన్నవయసు నుండియే అభివృద్ధి మార్గమును జాతకులలో గమనించవచ్చును.

ఇదే ఫలితమును ఆరూఢలగ్నము, జన్మలగ్నము ఒకటిగా నుండి చతుర్థము ఉపపదముగా అయినపుడు కుడా యోగానుకూలత విషయమును అనుభవములో గమనించవచును .

5) **లగ్న, సప్తమాధిపతులకు చతుర్థ, దశమ కేంద్రస్థాన స్థితి కలిగినపుడు మాత్రమే ఆరూఢ, దారారూఢములు ఒకటి యగును.** అదే విధముగా లగ్న సప్తమాధిపతులకు సమసప్తకము పట్టుట గానీ, వారిద్దరకీ కలయిక గానీ ఉన్నప్పడు మాత్రమే ఆరూఢ, దారారూఢములకు సమసప్తకస్థితి ఏర్పడును. ఇట్టి యోగస్థితి పూర్వపుణ్య ఫలితములతో బాటు, జీవన అభివృద్ధి మార్గమును స్పష్టం చేస్తుంది.

6) లగ్నాధిపతికి భాగ్యాధిపతి ఏకాదశ స్థానమందున్నప్పుడు మాత్రమే ఆరూఢ, భాగ్యారూఢములు ఒకటి యగును. లగ్నాధిపతికి భాగ్యాధిపతి ద్వితీయమందున్నప్పుడు మాత్రమే ఆరూఢ, భాగ్యారూఢములకు సమసప్తకము కలుగును. ఇది యోగదాయకస్థితి. **అయితే కొన్ని కొన్ని జాతకములలో లగ్న, భాగ్యాధిపతులకు షష్ఠాష్టకము పట్టినప్పుడు, ఆరూఢ భాగ్యారూఢములకు సమసప్తక స్థితి ఏర్పడుతుంది. ఇది అవయోగమును సూచిస్తుంది.** కాబట్టి ఆరూఢ – భాగ్యాధిపతుల సమసప్తక స్థితికి సంబంధించిన యోగ ఫలిత వషయములలో ఈ భేధమును గమనించాలి.

7) **ధనాధిపతికి, సుఖ స్థానాధిపతి ద్వితీయమందున్నప్పడే కోశారూఢ, వాహనారూఢములు ఒకటి యగును.** ఇట్టి జాతకులకు ధనము ఎప్పుడూ చేతి యందు నిల్వవుంటుంది. లేమి స్థితి ఉండదు.

ఇదే ధన, చతుర్థాధిపతులకు మరి యే ఇతర సంబంధముల వలన ఏర్పడు యోగము లో ఫలితాలు తారుమారు అగుట గమనించవచ్చును.

8) **పంచమ నవమాధిపతులకు, తృతీయ ఏకాదశ స్థితి వలన మాత్రమే మంత్రారూఢ, భాగ్యారూఢములు ఒకటి గా స్థితినొందుతాయి.** ఈ గ్రహ స్థితి మాత్రమే అనుకూల యోగమును కలుగ జేయును. మరొక విధముగా ఏర్పడిన మంత్రారూఢ, భాగ్యారూఢ ఏకరాశి స్థితి వలన ఫలితము బలహీనమావుతుంది.

9) భాగ్య రాజ్యాధిపతులకు కలయిక గానీ, సమసప్తక స్థితి గానీ ఉన్నప్పడు మాత్రమే రాజ్యారూఢమునకు ద్వితీయమునందు భాగ్యారూఢము స్థితినొందుతుంది. ఇది మాత్రమే యోగదాయకము.

**భాగ్యారూఢ రాజ్యారూఢములు ఎప్పుడూ ఒకే రాశి పొందవు. అవి ఒకదానికొకటి తరచూ ద్విద్వాదశము మరియు చతుర్థ – దశమ స్థితులు గానే ఉంటాయి.** కొన్నికొన్ని సందర్భములలో మాత్రమే షష్ఠాష్టక స్థితిని పొందుతాయి. అట్టి జాతకులకు ఉద్యోగము అనుకూలము గాదు. స్వయం ఉపాధి మార్గాలలో జీవన మార్గము నిర్దేశితము అవుతుంది

భాగ్యారూఢమునకు రాజ్యారూఢము ద్వితీయమున కాకుండా ద్వాదశమున ఉన్నచో ఉద్యోగ జీవనమునకు అనుకూలముగా గమనించవచ్చును.

10) లగ్నారూఢ దారారూఢములకు మరియు లగ్నారూఢ, మంత్రారూఢము లకు షష్ఠాష్టకము స్థితి ఏర్పడదు.

11) వాహన మంత్రారూఢములు ,
ఆరూఢ కోశారూఢములు
భాగ్యారూఢ, రాజ్యారూఢములు
లగ్నారూఢ, ఉపపదములు
} ఏకరాశి స్థితి నొందుట తటస్థింపదు

ఈ విశేషాన్ని పరిశీలించినట్లయితే ఆయా ఆరూఢ పదములలో ఒకటి భేసి స్థానముగాను, మరియొకటి సరిస్థానముగా ఉండుట గమనించవచ్చును. అంతేకాకుండా ఈ ఆరూఢములతో రాజ్యారూఢ, కోశారూఢ, ఉపపదాధిపతులలో ఒకరు కలిసినా రాజయోగముగా మారి అనుకూలమగను.

12) **ఉపపదము, కోశారూఢములు గానీ, రాజ్యారూఢము, కోశారూఢములు గానీ, ఏకరాశి స్థితి నొందుట రాజయోగము.** రాజ్యారూఢ కోశారూఢ కలయిక వలన స్వయంకృషితో జాతకులు అభివృద్ధి పొందుతారు.

13) ఉపపద కోశారూఢముల కలయిక వలన జాతకుల స్వయంకృషికి పూర్వార్జితములు మరియు తత్సంబంధములు తోడవుతాయి .

14) **లగ్నారూఢ, ఉపపదములకు షష్ఠాష్టకస్థితి వలన, జీవన వృత్తిలో ఆటంకములు, ఇబ్బందులు ఉంటాయి.** స్వతంత్ర జీవనవృత్తి ప్రవృత్తి కలిగి ఉంటారు. ప్రభుత్వ మూలక చిక్కులు, ఇబ్బందులు ఉంటూనే ఉంటాయి.

15) ఉపపద రాజ్యారూఢాధిపతుల కలయిక ఏకరాశి స్థితియందు ఉండుట వలన అధికారం, పదవి, స్థితి తత్సంబంధములకు అనుకూలము. ఈ పదములకు సమసప్తక స్థితి కూడా రాజయోగమునకు అనుకూలమే.

అంతే కాకుండా, కొన్నికొన్ని ఆరూఢపదములకు కొన్ని గ్రహములతో ప్రాధాన్యత చెప్పబడినది. ఆరూఢ విధానము నందు గురు, బుధ, శుక్ర, చంద్రులకు ఆరోహణ క్రమమున వరుసగా ప్రాధాన్యతనీయబడినది. ఇందులో కోశారూఢమునకు చంద్రుడు, వాహన భాగ్యారూఢములకు గురువు, ఉపపదమునకు శుక్రుడు లను ముఖ్యంగా పరిశీలించాలి.

15) లగ్నారూఢమునందు చంద్రుడు, కోశారూఢమున బుధుడు, ఆ బుధునకు ద్వితీయమునందు గురువు స్థితినొందినట్లయితే గొప్ప యోగము.

16) జన్మలగ్నమునకు ద్వితీయమునందు గురువు, ఆరూఢలగ్నాత్తు పంచమము నందు చంద్రుడు స్థితి నొందగా, సప్తమమున బుధుడు ఉన్నట్లయితే రాజయోగము.

17) ఆరూఢ లగ్నాత్తు భాగ్యము నందు గురువు, రాజ్యమునందు శుక్రుడు, లాభము నందు బుధుడు స్థితులవలన రాజయోగము మరియు ఇదే యోగములో చంద్రుడు శుక్రునితో చేరిన విపరీత రాజయోగము.

18) ఆరూఢలగ్నమున చంద్రుడు, నవమము నందు శుక్రుడు, చతుర్థమున గురువు యుండిన రాజయోగము.

19) ఆరూఢలగ్నాధిపతి, జన్మలగ్నాత్తు గల నవమాధిపతితో కలిసి కేంద్ర కోణము లందుండగా, ఆరూఢలగ్నాతు రాజ్యము నందు శుక్రుడు, ద్వితీయమున గురువుండిన రాజయోగము.

20)భాగ్యారూఢము నందు గురు, చంద్రులు, కోశారూఢము నందు శుక్రుడు స్థితినొందగా, ఆరూఢ తృతియమునందు బుధుడు ఉన్నట్లయితే రాజయోగము.

21) భాగ్యారూఢ – రాజ్యారూఢాధిపతులు గానీ, వాహనారూఢ- మంత్రారూఢాధిపతులు గానీ, ఆరూఢ – కోశారూఢాధిపతులు గానీ కలిసియున్న రాజయోగము.

22)ఆరూఢలగ్నమునకు కోణమందుగానీ, చతుర్థ – లాభస్థానములందు గానీ శుభ గ్రహములుండుట, కోశారూఢము నందు గానీ, ఆరూఢ ద్వితీయము నందు గానీ, శుభగ్రహములుండుట, ఆరూఢాధిపతులలో ఎవరైనను ఉఛ్ఛయందు గానీ, స్వక్షేత్రము నందు గానీ యుండుట అనుకూల యోగము.

23)ఆరూఢ లగ్నాత్తు పంచమము ఏ గ్రహమునకు స్వక్షేత్రమగునో, ఆ గ్రహము అచటనే ఆరూఢాధిపతితో కలసి యుండి, గురు, శుక్ర, బుధ చంద్రులలో ఒకరు ఆరూఢ లాభమునందు స్థితినొందితే గొప్ప యోగము.

24)లగ్నారూఢ, రాజ్యారూఢములతో కలిపి ఏ మూడు రాశులయందైనా అయిదు ఆరూఢ పదములు ఉండగా, వాటిలో గురువు, రాజ్యారూఢము నందు శుక్రుడు చంద్రుడు స్థితినొందితే అదృష్ట యోగము.

25)ఆరూఢ లగ్నాధిపతి, తద్వితీయాధిపతితో కలిసి దుస్థానములందు స్థితినొందితే అవరోధములు ఉంటూ ఉంటాయి .

26) ఆరూఢలగ్నమునకు లాభము నందు గురువు స్థితి యందు ఉండుట గొప్ప యోగము. అదే విధంగా శుభగ్రహములగు చంద్ర, శుక్ర, బుధులు ఆరూఢ లాభము నందు స్థితినొందినా లేదా చూచినా యోగమే.

27) శుక్రుడు ,చంద్రుడు, ఆరూఢ లగ్నాత్తు ద్వితీయము నందుగాని, పంచమ మందు గాని ఉండి, ఆరూఢ లగ్నాత్తు కేంద్ర స్థానములందు బుధుడు స్థితి నొందితే యోగము. 28-ఉపపదము నందు ఉచ్ఛ గ్రహము ఉన్నా లేదా రాజ్యారూఢాధిపతి ఉఛ్ఛ యందున్నా అనుకూలమే.29-దారారుఢ, ఉపపదములు కాకుండా నాలుగు గాని ,అయిదు గాని ఆరు గాని, ఏడూ గాని ఆరూఢ పదాధిపతులు కలిసి ఉంటె యోగము. **30**-ఆరూఢలగ్నము నుండి, జన్మ లగ్నము నుండి మరియు కారకంశ లగ్నము నుండి కేంద్ర స్థానములు గ్రహ వర్జితములుగా ఉండ రాదు. **31**ఆరూఢ లగ్నాత్తు కేంద్ర స్థానముల యందు శుభగ్రహములగు గురువు, బుదుడు, శుక్రుడు మరియు చంద్రుడు స్థితి నొందుట యోగము. **32**-జన్మ లగ్నాత్తు పంచామాధిపతికి, వాహనారూఢ, రాజ్యారూఢాధిపతుల సంబంధము, కలయిక యోగము. **33**- వాహనారూఢ, మంత్రారూఢ, భాగ్యారూఢ, రాజ్యరూఢ, ఉపపదములకు వైభవ పదములు అని పేరు. వైభవ పదములలో ఏ నాలుగు పదాధిపతులు కలిసి కేంద్ర కోణ స్థానముల యందు స్థితి నొందిన యోగము.

## ప్రతి జైమిని విద్యార్ధి జీవితకాలములో గుర్తుంచుకోవాల్సిన జైమిని జ్యోతిష సూత్రాలు

*స ఈష్టే బంధ మోక్షయో:* {అధ్యాయం 1 పాదం 1 సూత్రం 13}
*Sa eeshttey bandhamokshayoh* {Adhyaya 1 Chapter 1 Sutra 13}

*తస్య అనుసరణా దమాత్యః* {అధ్యాయం 1 పాదం 1 సూత్రం 14}
*Tasya Anusaranaa damatyaha* {Adhyaya 1 Chapter 1 Sutra 14}

34-ఆరూఢ లగ్నాత్తు చతుర్ధాధిపతి, కేంద్ర, కోణముల యందు ఉండి గురువు దృష్టి కలిగి ఉండుట, మరియు ఆరూఢ లగ్నమునకు గాని , ఉపపదమునకు గాని చతుర్ధము నందు గురువు స్థితి నొందుట యోగము.

35-వాహనరూఢాధిపతి గురువు, శుక్రుడు తో కలిసి ఆరూఢ లగ్నము నందు గాని, మంత్రారూఢము నందు గాని, భాగ్యారూఢము నందు గాని స్థితి పొందిన యోగము.

36-జన్మ లగ్న, ఆరూఢ లగ్న కారకాంశ లగ్నముల మూడింటి యందు ఆయా అధిపతులు స్థితి నొందినా ,లేదా తదధిపతుల చేత చూడబడినా రాజ యోగమే

**ఈ విధంగా జైమినీవిధానములో, పరాశర పద్ధతికి గల సారూప్యతను స్పష్టంగా గమనించవచ్చును.**

**ఇతి శమ్**

*******

## *Tips in Predictions-1*

**If the lord of 7th cusp, and lord of 2nd cusp occupy any of the stars ruled by the lords of 3-6-8-11-12 cusps, there will be *abnormal delay* in marriage, or married life will be marred by *disharmony*, unhappiness, ill-health to self or spouse, in extreme cases premature death of married partner or separation of the couple. Example- *Rahul Gandhi*.**

# Transit "Jup" and events in epics

## పురాణాల్లో గోచార గురుని ప్రభావం

श्लो॥जन्मलग्ने गुरूश्चैव रामचन्द्रो वनं गतः।
तृतीये बलि पातालं हरिश्चन्द्रः चतुर्थगः॥
षष्ठे द्रौपदी हरणञ्च अष्टमे रावणॊ हतः।
दशमे दुर्योधनॊ नष्टः द्वादशे पाण्डवास्तथा॥

శ్లో॥ జన్మలగ్నే గురుశ్చైవ రామచంద్రో వనంగత:


తృతీయే బలి పాతాళం, హరిశ్చన్ద్ర: చతుర్థగ:।

షష్ఠే ద్రౌపది హరణం చ అష్టమే రావణో హత:

దశమే దుర్యోధనో నష్ట: ద్వాదశే పాణ్డవాస్తథా ॥

**తాత్పర్యం-** గోచార గురుడు జన్మకాల రాశులలో సంచరించినపుడు ఈ కింది ఫలితాలు జరిగినట్లు ఆర్యోక్తి. **శ్రీరాముని** జాతకంలో లగ్నంలో గురు సంచారకాలంలో వనవాసానికి వెళ్ళాడు,తృతీయ స్థాన సంచారకాలంలో **బలి చక్రవర్తి** పాతాళానికి పోయాడు.చతుర్థ సంచారకాలంలో **హరిశ్చంద్రుడు** అడవి పాలయ్యాడు.షష్ఠ స్థాన సంచారకాలంలో **ద్రౌపదీ** అవమానం,అష్టమ స్థాన సంచారకాలంలో **రావణుడు** మరణించాడు,దశమస్థాన సంచారకాలంలో **దుర్యోధనుడు** మరణించాడు, ద్వాదశ స్థాన సంచారకాలంలో **ధర్మరాజు** [ పాణ్డవులు] మరణించారు.

# జైమినిలో "శ్రీవేమూరి" వారి టెక్నిక్స్



-సంపత్ కుమార్ మేడవరపు

1-ఆరూఢ లగ్నాధిపతికి, శుక్రగ్రహ సంబంధం తప్పక ఉండాలి.అలాఉంటే ఆ జాతకుడు / జాతకురాలు జీవితంలో సకల సుఖాలూ పొందుతారు.

2-నవాంశలో ఆరూఢ లగ్నాధిపతికి, గ్రహచక్రం తప్పనిసరిగా వేయాలి.అనంతరం పదనాథాంశ దశలో ఆమాత్య- పుత్ర –రాజ్య-లాభకారకులను పరిశీలించాలి. వర్తమాన దశలో వారి సంబంధంవల్ల ఆయా భావాలు బాగుంటాయి.

3-రాశిచక్రానికి లగ్నాధిపతినుంచి గ్రహ చక్రం వేసి, గోచార గ్రహములతో చాలా ఖచ్చితంగా ఫలితాలు వివరించవచ్చు.

4-నవాంశ చక్రంలో దశానాథుని స్వక్షేత్రములలో రాహు-కేతువులుఉన్నచో ఆ దశాంతర్దశలు మరణప్రదమవుతాయి.

5-రాహువు ఉన్న రాశ్యధిపతి అంతర్దశ మరణప్రదం.


6-ఆత్మకారకునికి రాజ్యారూఢం వ్యయంలో పడితే ఆ రాశి అంతర్దశా కాలంలో ఉద్యోగ-వ్యాపారాలలో సమస్యలు ఎదురవడం, లేదా ఉద్యోగభంగం కలుగుతాయి.

7-దారకారకుని అంతర్దశలో - అనారోగ్యం, అలసట, వృథా పరిశ్రమ.

.................................................................................సశేషమ్

## "కళా" శబ్దానికి అర్ధం భాగలు కాదు. లిప్తలు [ Minutes ]

## "కళాదిభి:" అనే పదానికి సంస్కృత వ్యాఖ్యాతలు సమాసం తప్పు చెప్పారు.



-సంపత్ కుమార్ మేడవరపు

శ్రీ వేమూరి రామమూర్తి శాస్త్రి గారు, ఆత్మకారకుని నిర్ణయించు సందర్భంలో , గ్రహము యొక్క భాగలు గ్రహించకుండా లిప్తలు లేదా మినిట్స్ గ్రహించేవారు. అంతేగాక భాగలు గ్రహించి **భాగాధిక గ్రహమనీ, ఆత్మకారకుడనీ** రెండు గ్రహాలు ప్రత్యేకంగా పేర్కొనేవారు. ఈ తరహా గణనకు ప్రామాణ్యం యేద్దైనా ఉన్నదా? అని ప్రాచీన జ్యోతిష సిద్ధాంత గ్రంథాలు విశేషంగా పరిశీలించడం జరిగింది.

కళ అంటే లిప్తలు లేదా *miniuts* అని వ్యాఖ్యాతలందరికీ తెలుసు, కానీ ఆ పదానికి విగ్రహవాక్యం తప్పుగా చెప్పారు. ముందుగా

1- నీలకంఠుడు- **సుబోధినిలో** – కళాయా: ఆదయ: అంశా: తై: అంశై: అంశాదిభి: ఇతియావత్ అధిక: స ఆత్మా = ఆత్మకారక ఇత్యర్థ:- **షష్ఠీ తత్పురుష** సమాసం చెప్పాడు..

ఇలా చెబితే కళలకు ఆదికళ అను అర్థం వస్తుంది, అనగా మొదటికళ అనిఅర్థమ్

2- సీతారాం ఝా కూడా **తత్త్వాదర్శ** సంస్కృత వ్యాఖ్యానంలో ఇదే చెప్పాడు.

3- లషణ్ లాల్ ఝా "**తత్త్వ ప్రకాశికా**" సంస్కృత వ్యాఖ్యానంలో- కళా ఆదౌ యేషాం తే – కళాదయ: అని **బహువ్రీహి సమాసం** చెప్పాడు.4దుర్గాప్రసాద్ ద్వివేదీ- "**పద్యామృతం**" లో

**షష్ఠీ తత్పురుష** సమాసం చెప్పి, మరలా అది పొసగదని భావించి **వ్యాఖ్యానతో విశేష ప్రతిపత్తి: న హి సందేహాదలక్షణం"** అనే న్యాయం చేత **కళ అంటే అంశ** అని అర్థం చెప్పకోవాలి అన్నాడు. [ **ఇది విపరీత వ్యాఖ్యానం**]

**5-**వెంకటేశ్వర వ్యాఖ్య అదే, "కళాదయో అంశా: , **రాశి-భాగ-కళా-వికళా** ఇత్యాదినిర్దేశే భాగానాం కళాదిత్వాత్ తైరంశైరధిక: స ఆత్మా ఇత్యర్థ: - అని చెప్పాడు.

**భాగలు , కళలు ఆదిగా కలవి కాదు, భాగలో 60 కళలుంటాయి.**

6-నరసింహ సూరి **"సూత్రార్థ ప్రకాశికా"** లో కళాధికుడు కారకుడని చెప్పాడు.

**శ్లో॥ భాగ: కళాభిరధిక: కారకోత్ర వివక్షిత:। సాధకస్తన్న్యూన భాగ లిప్తోఽమాత్య: పరికీర్తిత:**

భాగలూ లిప్తలూ రెండూ గ్రహించాడు. సమాసం చెప్పలేదు. **[ఇతనిదీ భాగల పక్షమే]**

**संपत्करी संस्कत व्याख्यानं-** कळादिभिरित्यत्र कळा आदिभिः [कळा-विकळा] एषां ते, कळादयः तैः कळादिभिः इति बहुव्रीहिः वाच्यः ,तदा भाग इत्यर्थः नायाति । अत्र कळा एव ग्राह्याः न तु भाग इति सिद्धांतः ।

*7*- **సంపత్కరీ సంస్కృత వ్యాఖ్యానం- కళాదిభిరిత్యత్ర కళా ఆదిభి: [కళా-వికళా] ఏషాం తే, కళాదయ: తై: కళాదిభి: ఇతి బహువ్రీహి: వాచ్య: ,తదా భాగ ఇత్యర్థ: నాయాతి। అత్ర కళా ఏవ గ్రాహ్య: న తు భాగ ఇతి సిద్ధాంత:।**

**తాత్పర్యం-** కళలు మొదలుగా అనగా కళలు-వికళలు గలది ఏవి గలవో అవి కళాదులు వాటిచేత అధికమైన గ్రహము అని **బహువ్రీహి సమాసము చెప్పవలయును**. అపుడు భాగలు అను అర్థము రాదు.అందుచేత కళలనే గ్రహించి ఆత్మకారకుని నిర్ణయించవలయును , అని సిద్ధాంతము చేయబడినది.

పైన చెప్పిన ఇతర వ్యాఖ్యానములలో- **కళాయా: ఆదయ: అంశా: తై: అంశై: అంశాదిభి:** అని చెప్పినచో **కళలలో మొదటి కళ** అను అర్థము మాత్రమే వచ్చును, ఇక "**కళా ఆదౌ యేషాం**

**తే కళాదయః"** అనినచో కళలూ –వికళలూ అర్థము వచ్చును. అంతేగానీ కళలకు వెనుకనున్న భాగలు అను అర్థము రాదు.

**ధర్మరాజాదులు అన్నపుడు పాండవులు అయిదుగురూ వస్తారు, కానీ భీమాదులు ఒప్పుకొనలేదు అన్నపుడు భీమునికి ముందువాడైన ధర్మరాజు పరిగణనలోనికి రాడు.**

**కనుక-**

**భాగాధిక గ్రహం కారకుడవుతాడు. = శరీరం గూర్చి తెలియజేస్తాడు.**

**కళాధిక గ్రహము ఆత్మకారకుడవుతాడు.= మనస్సు గూర్చి తెలియజేస్తాడు.**

**ఆయుర్దాయ విషయంలో భాగాధి గ్రహమునే గ్రహించాలి.**

**కనుక శ్రీ వేమూరి వారి విధానం సంప్రదాయబద్ధమైనది, మరియూ శాస్త్ర సమ్మతమైనదనీ గ్రహించాలి.**

## జైమిని మహర్షి భాగాధికుడని అందుకే చెప్పలేదు.

ప్రామాణికమైన ఇంగ్లీష్ నిఘంటువూ లిప్తలనే పేర్కొన్నది

రాశి= *Sign;* అంశ=*Degrees;* కళా=*Minutes;* వికళా=*Seconds* అని

**ఆర్యభటాది ఖగోళ సిద్ధాంత వేత్తల గ్రంథముల ఆధారంతో సిద్ధాంతం చేయబడుచున్నది.**

***कला* : *Monier Williams Sanskrit-English Dictionary (2nd Ed. 1899)***

- » कला below..

- **a division of time (said to be 1/900 of a day or 1-6 minutes Mn. i, 64 Hariv. ; or 1/1800 of a day or 0-8 minutesComm. on VP. ; or 2 minutes and 26 54/201 seconds Suśr. ; or 1 minute and 35 205/301, seconds, or 8 secondsBhavP.)**
-

# ప్రాచీన జ్యోతిష సిద్ధాంత గ్రంథములు

## *1-* ఆర్యభటీయమ్- 1-6

శ్లో॥ శశి రాశి యష్టచక్రంతేం ఉశ- కళా యోజనాని యఁ-వ-ఞ గుణాః।

ప్రాణేనైతి కళాం భూః ఖ యుగాంశే ఖగజవో భవాంశేఽర్కః॥

ఇక్కడ కళా శబ్దమునకు లిప్తలు*[minutes]* అర్థం చెప్పబడింది. ఇంగ్లీష్ అనువాదం చూడండి. అనువాదం చేసినవారు-కృపాశంకర్ శుక్లా **Deptt. of Mathematics and Astronomy [University of Lucknow]**

Reduce the Moon's revolutions (in a yuga) to signs, multiplying them by **11(**lit. using the fad that there are **12** signs la a circle or revolution). Those signs mutiplied successhely by **30**, **60** and **10** yield **degrees, minutes** and yofanas, respectively. (These yojanas give the length of the circumference of the sky).

The Earth rotates through (an angle of) one minute of are in one respiration (=**4** sidereal seconds). The circumference of the sky divided by the revolutiots of a planet in a yuga gives (the length of)tbe orbit on whichthe planet moves? The orbit of the asterisms divided by **60** gives the orbit of tie Sun.*

శ్లో॥ మఖి భకి ఫఖి ధఖి ణఖి ఞఖి ఙఖి హస్ఝ స్కకి కిష్గ శ్ఘకి కిఘ్వ।

ఘ్లకి కిగ్ర హక్య ధకి కిచ స్గ ఝశ ఙ్వ క్ల ప్త ఫ ఛ కళా అర్ధజ్యాః॥ 1-12

श्लो॥ मखि भकि फखि धखि णखि ञखि ङखि हस्झ स्ककि किष्ग श्घकि किघ्व/

घ्लकि किग्र हक्य धकि किच स्ग झश ङ्व क्ल प्त फ छ कलाः अर्धज्यः ॥ 1-12

**అనువాదం- 225, 224, 222, 219, 215, 210, 205, 199, 191, 183, 174, 164, 154, 143, 131, 119, 106, 93, 79, 65, 51, 37, 22,** and **7-** these are the Raine.

differences (at intervals of **225** minutes of arc) is terms of **minutes of arc.**

**2-సూర్య సిద్ధాంతం- 60** వికళలు ఒక కళ; **60** కళలు ఒక భాగ;**30** భాగలు ఒక రాశి; **12** రాశులు ఒక భగణము లేదా భచక్రము అనబడును.

సూర్య సిద్ధాంతే.

మానము శ్లో॥ వికలానాం కలాషష్ట్యా తత్షష్ట్యా భాగఉచ్యతే।
తత్త్రింశతా భవేద్రాశిః భగణోద్వాదశైవతే॥

తా. ౬౦ విలిప్తలు ౧ లిప్త, ౬౦ లిప్తలు ౧ భాగ, ౩౦ భాగలు ౧ రాశి, ౧౨ రాసులు ౧ భగణము, ఇట్లు మార్చుకొనవలెను.

*Surya siddhanta* for general computations is one kala or minute of the arc of which there are 21,600 in the whole circle.

3- సిద్ధాంత తత్త్వవివేకం-[కమలాకరభట్టు] 60 కళలు ఒక భాగ

శ్లో॥ వికళానాం కళా షష్ట్యా తత్ షష్ట్యా భాగ ఉచ్యతే।

తత్ త్రింశతా భవేద్రాశి: భగణో ద్వాదశైవ తే ॥

4-మహాభాస్కరీయం – శ్లో॥కళావిలిప్తా: క్రమశ:సతత్పరా: **1-19**

శ్లో॥ గృహాంశలిప్తావికళా: సతత్పరా: **1-8**; **1-15**;

అంశలనగా=భాగలు,లిప్తలనగా=కళలు, వికళలు అనగా విలిప్తలని స్పష్టంగా ఉన్నది.

శ్లో॥ రాశిభాగై: కళాభిర్వా లబ్ధా:ఖ్యాతగతాసవ:।

ఇష్టాసుభ్యో విశోధ్యైతాన్ రవౌచాప్యగతం క్షిపేత్॥ **3-30**

ఇక్కడ రాశి-భాగ-కళా అని విడివిడిగా ప్రత్యేకంగా పేర్కొనబడింది. గమనించండి. 3-75;

5 "బ్రహ్మస్ఫుఠ సిద్ధాంతమ్ - [బ్రహ్మగుప్తుడు-] 2- 65

राश्यंशकला विकलाः स्फुटमासांते लिप्तिका विकला।
पक्षांते तिथ्यंते समा रवीन्दोः कला विकलाः ॥ ६४ ॥

శ్లో॥ రాశ్యంశ-కళా-వికళా: స్ఫుఠమాసాంతే లిప్తికా వికళా:।

పక్షాంతే తిథ్యంతే సమా రవీందో: కళా-వికళా:॥

బ్రహ్మ గుప్తుడు- రాశి-అంశ-కళా-వికళా అని స్పష్టంగా పేర్కొన్నాడు. ఇతర సందర్భాలలో కూడా ఈ విధంగా అందు పేర్కొనబడినది.

रविराश्यभुक्तलिप्तास्तदुदय गुणिता हता ग्रहकलाभिः १८०० ।
लब्धं प्राणास्थाप्याः प्रक्षिप्यार्के ग्रहाभुक्तम् ॥ २१ ॥

ఇక్కడ కళలు 1800 అనగా, 30 భాగలు X 60 కళలు= 1800 కళలు అని స్పష్టంగా ఉన్నది.

బ్ర ॥ స్ఫు 3- 21-

द्वादशभिः शितांशुसितजीवज्ञशनिभूमिजा नवभिः ।
द्युत्तर वृद्धयंतरघटिका षड्गुणिता कलांशैः ॥ ६ ॥

బ్ర ॥ స్ఫు 6- 6-

ఈ విధంగా ప్రాచీన సిద్ధాంత ప్రమాణములచేత , కళ అనగా లిప్తలని లేదా మినిట్స్ అని, భాగలు కాదని, భావించాలని సిద్ధాంతము చేయబడినది. స్వస్తి

ఈ సిద్ధాంతగ్రంథములు మూడు విధములు.

అందు ౧ సిద్ధాంతగ్రంథములనియును, ౨ తంత్ర గ్రంథములనియును, 3 కరణగ్రంథములన్నియును, వాడుదురు.

(1) కల్పాదిలేక సృష్ట్యాది అహర్గణము సాధించునవి సిద్ధాంతములు

(2) యుగాదిగా అహర్గణము సాధించునవి తంత్రములు.

(3) శాలివాహనశకాదిగా - అహర్గణముసాధించునవి కరములు.

---

## “సంస్కృత” పదముల అర్థములు

1-షష్ఠి = ఆరు [6] అని అర్థము ; షష్టి = అరవై [60]అని అర్థము

2- బ్రహ్మరథం= సన్యాసి శవ యాత్ర [ చూ॥ శబ్దార్థ చంద్రిక ]


3-అగ్రహార: = హరిశ్చ హరశ్చ హరౌ, అగ్రే హరౌ యస్య స:, అగ్రహార: ,అనగా శివకేశవుల ఆలయములు ముందుగా కలిగిన గ్రామమని అర్థము.

4-సమాజం= మనుష్యుల సమూహం; సమజం= పశువుల గుంపు[మంద]

5-స్వజనం= తనవారు ; శ్వజనం= కుక్కల గుంపు

.........................................................................................సశేషమ్

# "A.K & Amk" *in* political carrier



-Sampath kumar Medavarapu

In this research paper I extensively studied the winning factors in political carrier with Dasa lord and transit , comparative study of A.K and Amk, *I have not taken A-10 lord into consideration.*

| Serial number | Name | Election Date | Dasa lord | Transit | Reamarks |
|---|---|---|---|---|---|
| 1 | Indira Gandhi | Feb-1967 | Jup | Jup in Asc with Moon | Won |
| 2 | Indira Gandhi | Mar-1971 | Sat | Sat in 10th from Asc | Won |
| 3 | Indira Gandhi | Mar-1977 | Sat | Sat in Asc ® | Lost |
| 4 | Indira Gandhi | Jan-1980 | Sat | Sat in 3rd from Asc | Won |
| 5 | Indira Gandhi | Dec-1984 | Sat | Sat in 4th from Asc | Won- |

See the following table.

| Serial number | Name | Election Date | Dasa lord | Transit | Reamarks |
|---|---|---|---|---|---|
| 1 | NTR | Jan-1983 | Ketu | Ket=3rd ;Sat-Asc | Won |
| 2 | NTR | Jan-1985 | Ven | Ven=5;Sat-2nd; | Won |
| 3 | NTR | 22-Nov-1989 | Ven | Ven&Sat =3rd | Defeat |
| 4 | NTR | Dec-1994 | Ven | Ven-Asc;Sat=5 | Won |
| 5 | Naidu | 11-09-1999 | | Sat ®&Jup®=Aries | Won |
| 6 | Naidu | April-May 2004 | | Sat= Gemini | Defeat |
| 7 | Naidu | April-May 2009 | | Sat ®=Leo | Defeat |
| 8 | Naidu | April-May-2014 | | Sat®=Libra | Won |
| 9 | Naidu | 30Apr-May-2019 | | Sat ®=Sagittarius Jup=Scorpio® | Defeat [?] |

In **Jagan** Horoscope-

**Sat** is Amatyakaraka [Amk] and A.K is Mars.

When Sat retrograded in transit , Jagan experienced good and bad mixed results. Transit & Dasa lord winning factors.

In forthcoming **2019 A.P state elections** , Sat Dasa upto **2019-04-08;**

After that, Mercury Dasa will be started,

If elections in May -2019, then Merc in Pisces along with Venus , Sat in Sagittarius with retro motion.

| Serial number | Name | Election Date | Dasa lord | Transit | Reamarks |
|---|---|---|---|---|---|
| 1 | Jagan | Apr-2009-<br>9-Sep-2009 Fether died<br>Resigned 29-11-2010 | Sat | Sat 12th ® fromAsc | Won&<br>Fether died-resigned |
| 2 | Jagan | May -2011<br>Kadapa M.P | Sat | Sat in Asc ® | Won&<br>For 3 years |
| 3 | Jagan | Mar-2012;<br>Kovvuru by-election | Sat | Sat in Asc ® | Won-<br>For 2 years |
| 4 | Jagan | 12-06-2012<br>1-18 assembly,<br>by elections | Sat | Sat in Asc® | Won<br>For 2 years |
| 5 | Jagan | went Jail on<br>27-05-2012 | Sat | Sat in Asc® | Jail<br>1 year 4 M |
| 6 | Jagan | got Bail on 23-09-2013 | Sat | Sat in 3rd | Bail |
| 7 | Jagan | May 2014 | Sat | Sat in 3rd ® | 175 / 67<br>Seats Won<br>Not become C.M |
| 8 | Jagan | 23-Aug-2017<br>Nandyala Assembly | Sat | Sat in 3rd ® | Defeat |

**To be continued......................................**

# Quiz-1

## బహుమతి[1] 1116 ₹

ఈ కింది **జాతకం** పరిశీలించి 2**019 ఆంధ్ర రాష్ట్ర ఎన్నికలలో** –ముఖ్యమంత్రి యోగం ఉన్నదా? లేదా? – తెలుగులోగానీ ఇంగ్లీషులో గానీ వివరించవచ్చు.

గత సంఘటనలు , కొన్ని వివరములు 46 పేజీలో ఇవ్వబడినవి.

**Last Date; 31-December-2017**

**జగన్- DOB = 21-12-1972; TOB=1-27 A.M; POB=Pulivendula**

**YS R congress Party founded on 12- March-2011 ; 14.29; Idupulapaya.**

**నియమాలు-** ప్రాచీన సంప్రదాయరీత్యా రీత్యా **రాశి-నవాంశ-ఆరూఢం** , మూడూ పరిశీలించాలి. పరాశర విధానంలోని వింశోత్తరీ లేదా జైమిని విధానం లోని ఏ రాశిదశ అయినా గ్రహించవచ్చు.జైమినితో బాటు **నాడీ - K.P** పరిశీలించవచ్చు

**జైమిని పరిశీలన తప్పనిసరి.**

ముఖ్యంగా "జైమిని"విధానం పరిశీలించని ,కేవలం పరాశర విధాన విశ్లేషణలు పచురణకు స్వీకరించబడవు.అందరి విశ్లేషణలూ వారి ఛాయా చిత్రములతో అక్టోబర్ - సంచికలో వరుసగా ప్రచురించబడును. ఎన్ని పేజీలయినా వ్రాయవచ్చు.

తెలుగులో-గౌతమి –Font; Size-14; Paper size -A-4

In English-Times New Roman font; Size-12; Paper size -A-4

***Good luck***

[1] - విజేతలు అధికమైనచో బహుమతి నగదు పంచబడును.లేదా బహుమతి మొత్తం పెంచబడును.
ఈ విషయములో సంపాదకునిదే తుది నిర్ణయము.

# INDIA's Mahadasa From To

| | | |
|---|---|---|
| Saturn | 1946-07-21 | 1965-07-21 |
| Mercury | 1965-07-21 | 1982-07-21 |
| Ketu | 1982-07-21 | 1989-07-21 |
| Venus | 1989-07-21 | 2009-07-21 |
| Sun | 2009-07-21 | 2015-07-21 |
| Moon | 2015-07-21 | 2025-07-21 |
| Mars | 2025-07-21 | 2032-07-21 |
| Rahu | 2032-07-21 | 2050-07-21 |
| Jupiter | 2050-07-21 | 2066-07-21 |

# Quiz-2 [ లోక్ సభ ఎన్నికలు ]

## బహుమతి[2] 1116 ₹

ఈ కింది **జాతకాలు** పరిశీలించి 2019 **భారతదేశ ఎన్నికలలో** –ప్రధానమంత్రి యోగం ఏ పార్టీకి ఉన్నది ? – తెలుగులోగానీ ఇంగ్లీషులో గానీ వివరించవచ్చు.**కొన్ని వివరములు ఇక్కడ ఇవ్వబడినవి.**

**Last Date; 27-February-2017**

**1-నరేంద్ర మోడీ DOB = 17-09-1950; TOB=11-11 A.M; POB=Vadanagar [Gujarat]**

**2- BJP founded on April 6, 1980 . at 11:40 AM in New Delhi.**

**3-Congress [I] –founded on 2 Jan 1978, 11.50.AM in Delhi**

**4-Sonia Gandhi- 09-12-1946 ; 9.00 P.M; Lusiana**

**నియమాలు-** ప్రాచీన సంప్రదాయరీత్యా రీత్యా **రాశి-నవాంశ-ఆరూఢం** , మూడూ పరిశీలించాలి. పరాశర విధానంలోని వింశోత్తరీ లేదా జైమిని విధానం లోని ఏ రాశిదశ అయినా గ్రహించవచ్చు.జైమినితో బాటు **నాడీ - K.P** పరిశీలించవచ్చు

**జైమిని పరిశీలన తప్పనిసరి.**ముఖ్యంగా "జైమిని"విధానం పరిశీలించని ,కేవలం పరాశర విధాన విశ్లేషణలు ప్రచురణకు స్వీకరించబడవు.అందరి విశ్లేషణలూ వారి ఛాయా చిత్రములతో **ఫిబ్రవరి- సంచికలో** వరుసగా ప్రచురించబడును. ఎన్ని పేజీలయినా వ్రాయవచ్చు.

తెలుగులో-గౌతమి –Font; Size-14; Paper size -A-4

In English-Times New Roman font; Size-12; Paper size -A-4

---

[2] - **విజేతలు అధికమైనచో బహుమతి నగదు పంచబడును.లేదా బహుమతి మొత్తం పెంచబడును. ఈ విషయములో సంపాదకునిదే తుది నిర్ణయము.**

# క్రీ॥శ 1704 లో రచించిన

## జైమిని సూత్ర భాష్యమ్

# జాతక సార సంగ్రహం

{ శ్రీ గొట్టుముక్కల రాఘవభట్టు }

తెలుగు అనువాదం త్వరలో.....................................

By సంపత్ కుమార్ మేడవరపు

***Good Luck***